ప్రజాశక్తి
ఆదివారం 7 జనవరి, 2024



ఆందోళనాంధ్రప్రదేశ్

కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి : జెండా ఊపి బస్సుయాత్రను ప్రారంభిస్తున్న అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- టెక్కలి

ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగాల్సిన ఎపిని ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత వైసిపికే దక్కుతుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టిఎన్‌టియుసి చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్రను స్థానిక ఇందిరాగాంధీ కూడలి వద్ద శనివారం టెక్కలిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయపరమైన సమస్యలపై పోరాటం చేస్తుంటే మౌనం దాల్చారన్నారు. అంగన్వాడీల పోరాటానికి టిడిపి మద్దతు తెలుపుతుందన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఆశావర్కర్ల ఆందోళనతో ఆంధ్రా ఉడుకుతుందన్నారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ వైసిపి మునిగిపోతున్న ఓడ అన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని ఆతలాకుతలం చేశారన్నారు. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామరాజు మాట్లాడుతూ అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గం నుంచి చంద్రబాబునాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం వరకు ఈ కార్మిక చైతన్య బస్సుయాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు అంబూరి సింధూజ, మల్లిఖార్జునరావు, టిడిపి నాయకులు చౌదరి బాబ్జీ, మెండ దాసునాయుడు, నాలుగు మండలాల అధ్యక్షులు బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు, బోయిన గోవిందరాజులు, హెచ్.రామకృష్ణ పాల్గొన్నారు.

నౌపడ: సంతబొమ్మాళి మండలం మర్రిపాడు పంచాయతీలో అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి దుశ్శాలువ కప్పి సన్మానించారు. అనంతరం మర్రిపాడు సర్పంచ్ అంటాడ కల్పన, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్‌కు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటుగా వడ్డివాడ, తాళ్లవలస, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, 300 కుటుంబాలు టిడిపిలోకి చేశారు. అంతకుముందు టెక్కలి మండలం నరసింగపల్లి నుంచి మర్రిపాడుకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, కర్రి విష్ణుమూర్తి, సుబ్బు శాంతిస్వరూప్ పాల్గొన్నారు.



తేజేశ్వరరావు, బలరాంలను అరెస్టు చేస్తున్న పోలీసులు



పలాస : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

మున్సిపల్ కార్మికుల ముట్టడి

నగరంలో 79 మంది అరెస్టు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు గడచిన 12 రోజులుగా చేస్తున్న నిరవదిక సమ్మెలో భాగంగా శనివారం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలోకి విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ఉద్యోగులను లోనికి రానీయకుండా అడ్డుకున్నారు. గంటసేపు పనులను స్తంభింపజేశారు. ముట్టడిని భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. పెద్దఎత్తున కార్మికలు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో పోలీసులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎన్.బలరాం, ఎ.గణేష్‌తో పాటు 79 మున్సిపల్ కార్మికులను అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్ వద్ద వారు మాట్లాడారురు. పాదయాత్ర, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని సిఎం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కళ్యాణరాజు, డి.యుగంధర్, ధనాలు చిట్టి, అరుగుల రాము, ఎ.శేఖర్, ఎ.గణేష్, జె.రమేష్, బి.సరోజ, జె.మాధవి, ఎం.పార్వతి, ఎ.శారద, టి.వెంకటలక్ష్మి, ఎ.లక్ష్మి, కె.భాగ్య, ఎన్.లలిత పాల్గొన్నారు.

పలాస : మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద పారిశుధ్య కార్మికులు చేపడుతున్న ధర్నా ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులను పారిశుధ్య కార్మికులు చుట్టూ ముట్టారు. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు ధర్నా చేపట్టారు. కార్యాలయానికి రెండు వైపులా ఉన్న గేట్లుకు తాళాలు వేసి అధికారులు కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు. వజ్రపుకొత్తూరు ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా విరమించి కార్యాలయం తాళాలు తెరిచి అధికారులకు కార్యాలయానికి వెళ్లేందుకు అవకాశం కల్పించాలని పారిశుధ్య కార్మికులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. దీంతో పోలిసులు ముందుకొచ్చి అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, ఒక్కసారిగా కార్మికులు పోలీసులను చుట్టుముట్టారు. 11 గంటల వరకు ధర్నా చేసేందుకు అవకాశం కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్ మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఎస్ఐ మధుసూదనరావును కోరారు. దీంతో పోలీసులు అరెస్టు చేయకుండా విరమించుకున్నారు. ధర్నాకు సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు తామడ సన్యాసిరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.మురగన్, యం.రవి, యూనియన్ నాయకులు దివాకర్, యస్.శంకర్, తిరుపతి, ప్రకాష్‌ముఖి, సీతమ్మ, గులాబీ, సావిత్రి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆమదాలవలస : పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి జనార్ధనరావు అన్నారు. మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకుడు తాడి సంతోష్, కె.తారకేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, జె.శ్రీను పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : సిఐటియు జిల్లా కార్యదర్శి కార్యదర్శి లక్ష్మీనారాయణ మున్సిపల్ కార్యాలయ వద్ద కార్మికులు బైఠాయించారు. కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ రమేష్‌కుమార్ పట్నాయక్ పాల్గొన్నారు.

మత్స్యకారుల కోసమే 'సాగర్ పరిక్రమ'

- సమస్యలను తెలుసుకునేందుకు దేశవ్యాప్తంగా యాత్ర
- కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, ఎచ్చెర్ల

మత్స్యకారుల సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును పరిశీలించేందుకే 'సాగర్ పరిక్రమ' యాత్ర చేపట్టామని కేంద్ర మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా అన్నారు. సాగర్ పరిక్రమ యాత్ర వందో రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ప్రతిపాదిత పిషింగ్ హార్బర్ ప్రాంతంలో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు మత్స్యకారులకు రూ.3,768 కోట్లను ఖర్చు చేస్తే మోడీ ప్రధాని అయిన తర్వాత తొమ్మిదన్న ఏళ్లలో రూ.37 వేల కోట్లు వెచ్చించామని చెప్పారు. అందులో ఒక్క ఎపి కోసం రూ.3,900 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మత్స్యకారులకు ఏడు శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్నామని, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి కేంద్ర ప్రభుత్వం అందులో మూడు శాతం భరిస్తోందని చెప్పారు. గతంలో రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చే వారని, ఇప్పుడు మత్స్యకారులకు సైతం ఆ కార్డులు అందిస్తున్నామని న్నారు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ మాట్లాడుతూ సాగర్ పరిక్రమ పేరుతో ఒక కేంద్ర మంత్రి దేశ వ్యాప్తంగా 7 వేల కిలోమీటర్ల మేర యాత్ర చేపట్టడం ఇదే తొలిసారి చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు వివిధ పథకాల కింద మంజూరైన పరికరాలకు, రుణాలకు సంబంధించిన చెక్‌లను కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా అందించారు. మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ బోటు, వల, ఇంజిన్ కలిపి రూ.5 లక్షలతో అందిస్తున్న యూనిట్‌ను అంశాల వారిగా విడదీసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంతో పాటు వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్ల పేటలోనూ ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. సంతబొమ్మాళి మండలం మూలపేటలో పోర్టు పనులు 30 నుంచి 40 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మూడు నెలల్లో డ్రెడ్జింగ్ పనులూ పూర్తవుతాయని చెప్పారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ సముద్ర తీరం ఎక్కువ ఉన్న జిల్లాలో దేశంలోనే జిల్లా ఐదో స్థానంలో ఉందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం పరంగా తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా

సమస్యలు చెప్పకున్న పలువురు మత్స్యకారులు

కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలాకు పలువురు మత్యకారులు తమ సమస్యలను చెప్పుకున్నారు. నరసన్నపేట మండలం కంబకాయకు చెందిన పాపారావు మాట్లాడుతూ ఇక్కడ చేపల వేట సక్రమంగా సాగకపోవడంతో గ్రామాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ చిన్న స్థాయి జెట్టీలు నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుందని చెప్పాడు. తమకు వల, బోటు, ఇంజిన్ కలిపి రూ.5 లక్షలు యూనిట్‌గా అందిస్తున్నారని, దానివల్ల తమకు ఉపయోగం ఉండటం లేదంటూ డి.మత్స్యలేశంకు చెందిన లక్ష్మణరావు చెప్పారు. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ జి.వి.ఎల్.నరసింహారావు, కేంద్ర మత్స్య, పశు సంవర్ధకశాఖ జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్, రాష్ట్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక అడిషనల్ డైరెక్టర్ లాల్ అహ్మద్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, ఎంపిపి ఎం.చిరంజీవిరావు, జెడ్‌పిటిసి హేమమాలినిరెడ్డి, ఎంపిటిసి బల్లాడ జనార్ధనరెడ్డి, బుడగట్లపాలెం సర్పంచ్ రాంబాబు, విజయనగరం బిజెపి అధ్యక్షుడు ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

అనిశ్చితి.. అయోమయం



నేటి రాజకీయాలు ఆశావహులను తమకు ఖాయమనుకుంటున్న అభ్యర్థులను అయోమయం లోకి నెట్టివేస్తూ.. అనిశ్చత పరిస్థితిని సృష్టించాయి. జిల్లా పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. 'ఎల్లమ్మను ఎంచక్కర్లేదు... పోలయ్యను పొగడక్కర్లేదు' అన్నది ప్రధాన రాజకీయ పార్టీల్లో నెలకుంది. ప్రధానంగా అధికార పార్టీలో అలజడి సృష్టిస్తుంది. ప్రధానంగా దశల వారీ నియోజకవర్గాల్లో జరుగుతున్న చేర్పులు, మార్పులు అందుకు కారణమైనా ఇప్పటికే రాష్ట్రంలో 34 మార్పులు జరిగాయి. ఈ జిల్లాలో ఒకటి రెండు స్థానాల్లో మార్పులుంటాయన్న ప్రచారం ఆ పార్టీలోనే ఉంది. ఐప్యాక్ సర్వేతో పాటు మరో సర్వే సంస్థ, ప్రభుత్వ ఇంటిలిజెన్స్ సమాచారం వెరసి క్రోడీకరించి తుది నిర్ణయానికి వచ్చి మార్పులు చేస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో జరుగుతున్న మార్పుల్లో పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక ముడిపడి ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తాడేపల్లి వర్గాల సమాచారం ప్రకారం జిల్లాలో రెండు మూడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక అధినేతకు ఒక సవాల్‌గా మారిందని పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఒకరికి పట్టం కట్టడంతో ఆ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు, అసంతృప్తులకు చెల్లుచీటీ ఉంటుందని అధినేత భావించినా... నేటికీ యథాస్థితి కొనసాగుతుంది. జిల్లాలో సీనియర్ నేతలిద్దరు చెరొక అభ్యర్థిని అధినేత ముందు ప్రతిపాదించడం గ్రూపు రాజకీయాలకు అద్దం పడుతుంది. అభ్యర్థుల ఎంపికలో సామాజిక అంశం క్రియాశీలకపాత్ర వహిస్తున్నట్లు కనిపిస్తుంది. భాషాపరమైన మైనారిటీల నినాదం ఇచ్ఛాపురానికి తాకింది. భాషాప్రాతిపదికన మైనారిటీగా ఉన్న ఒడిశా ప్రజలు టెక్కలి, పలాస డివిజన్లలో ఎక్కువగా ఉన్నామని, ఈసారి ఇచ్ఛాపురం స్థానం కట్టబెట్టాలని భాషాపరమైన మైనారిటీలు కోరుకునే పరిస్థితి వచ్చింది. వారికి పార్టీ ఏ రూపంలో సంతృప్తిపరుస్తుందో చూడాల్సి ఉంది. స్థానిక ప్రతిపాదిస్తున్న ఆ మహిళా నాయకులకు మున్సిపాలిటీ పరిధి తప్ప నియోజకవర్గంలో చెలాంటి పట్టు లేదని, అర్థబలం చాలదని పార్టీ సీనియర్లు కొందరు చెబుతున్నారు. దీన్ని ఆమెను ప్రతిపాదిస్తున్న వారు కొట్టిపారేస్తున్నారు. అందుకు తాజాగా ఉమ్మడి జిల్లాలోని రాజాం అభ్యర్థి మార్పు విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.

రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులుకు అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేటకు పంపడాన్ని గుర్తుచేస్తున్నారు. అక్కడి ఎమ్మెల్యేను పార్లమెంట్‌కు పంపిస్తున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో కొండ్రు మురళీమోహన్ వైసిపిలోకి వెళ్లాలని ప్రయత్నించినప్పుడు పాయకరావుపేటలో పోటీ చేయాలని జగన్ చెప్పడంతో నియోజకవర్గం వదలక రాజాంలోనే టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన చరిత్రను చూశాం. జెడ్పి చైర్‌పర్సన్ స్థానం ఇచ్ఛాపురం వెళ్లింది. ఇప్పుడు ఎంపీ టిక్కెట్ కూడా ఆ ఇచ్ఛాపురానికే కేటాయిస్తే మంచిదని సూచనను మరో జిల్లా నేత అధినేత ముందు ఉంచడం చర్చనీయంశమైంది. ఇదే సమయంలో రెడ్డిక సామాజిక వర్గం ఇటీవలనే పిక్నిక్ పేరుతో ప్రత్యేక సమావేశం కావడం నేతల ద్వారా లాబీయింగ్ చేస్తున్నారని తెలిసింది. అయితే జగన్ ముందు సర్వేలు ముఖ్య భూమిక పోషిస్తున్నట్లు తెలిసింది. పలాస అభ్యర్థి విషయంలో ఎలాంటి మార్పు ఉండకపోయినా అక్కడి అసంతృప్తి సెగలను చల్లార్చేందుకు బుజ్జగింపులు, బెదిరింపులు ఉంటాయా! లేక బరోసాలు ఉంటాయా! అన్నది మున్ముందు చూడాల్సి ఉంటుంది. పాతపట్నం నియోజకవర్గం అభ్యర్థి మార్పు ఉండదని ఆ కుటుంబంతో ఉన్న సంబంధాలను బట్టి భావించాలి. కానీ, అసమ్మతి పోరుతో పాటు దాన్ని చూసి స్థానికేతరులను రంగంలోకి దించేందుకు జిల్లాలో ముఖ్య నేత ఒకరు మళ్లీ పావులను కదుపుతున్నట్లు తెలిసింది. టెక్కలి నియోజకవర్గం అభ్యర్థి విషయంలో అధినేతకు సవాల్‌గా మారిందని తెలిసింది. 'రెండు పిల్లులు, కోతి రొట్టె ముక్క చందం'గా నేతల వ్యవహారం ఉండడంతోనే పార్టీకి ఈ దయనీయ పరిస్థితి వచ్చినట్లు సీనియర్లు భావిస్తున్నట్లు తెలిసింది. టెక్కలి ఎవరూ ఊహించని విధంగా కొత్త అభ్యర్థి తెరపైకి రావచ్చు. లేకుంటే స్థానికంగా ఉన్న మరో ముఖ్య నేత పేరు కూడా ముందుకు రావచ్చునన్న చర్చ ప్రారంభమైంది. ఎచ్చెర్లలోనూ అసమ్మతి పోరు బలంగా ఉంది. ఆ నియోజకవర్గంలో ప్రత్నామ్యా అభ్యర్థి ఎవరూ లేరనే నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఏడుకొండల వారి నామ జపం ముందుకు వస్తున్నా... అది ప్రభావితం అవుతుందా! గోవిందాఅవుతుందా! అన్నది చూడాల్సి ఉంది. జిల్లాలో ప్రధానమైన ఆమదాలవలస, శ్రీకాకుళం, నరసన్నపేట నియోజకవర్గాల విషయంలో పార్లమెంట్ అభ్యర్థి ఎంపికతోనే తేలాల్సి ఉంది. ఇది ప్రస్తుత పరిస్థితి.

జిల్లాలో టిడిపి పరిస్థితి కొన్ని నియోజక వర్గాల్లో అలానే ఉంది. టెక్కలి, ఇచ్ఛాపురం, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో ఎలాంటి మార్పు ఉండదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శ్రీకాకుళం, పలాసల్లో ఒక వేళ అభ్యర్థుల మార్పు ఉన్నా ఆ కుటుంబాలను దాటివెళ్లవని తెలిసింది. ఎన్నికల్లో పదే పదే చంద్రబాబు చెప్పిన మాట యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నది నరసన్నపేటలో ఆ మార్పు జరిగితే ఆయన మాట చెల్లుబాటు జరిగినట్లేనని ఆ పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. డాక్టర్ బగ్గు శ్రీనివాసరావు టిక్కెట్ వస్తుందన్న ఆశలో ఎదురు చూస్తున్నారు. పాతపట్నంలో టిడిపికి అసమ్మతి రాగం గట్టిగా వినిపిస్తుంది. ఆ రాగాన్ని ఏ రూపంలోనైనా తగ్గించకుంటే తిరుగుబాటు అభ్యర్థిగాను, లకుంటే ప్రత్యర్థికి సహకరించి వెన్నుపోటు పొడిచే ఉండొచ్చునన్న ప్రచారం బలంగా ఉంది. ఎచ్చెర్లలోనూ టిడిపి అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటుంది. అక్కడ నుంచి కళావెంకటరావుకు పార్లమెంట్‌కు పంపదల్చితే కొత్త అభ్యర్థి తెరపైకి వస్తే అవకాశం ఉంది. కళావెంకటరావు శాసనసభకు పోటీ చేస్తే పార్టీలో గ్రూపులు, ఆధిపత్య పోరులో ఇండిపెండెంట్‌గానూ, తిరుగుబాటు అభ్యర్థిగాను మరొకరు రంగంలోకి దిగే పరిస్థితి ఎక్కువగా ఉంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు టిడిపి అభ్యర్థులను ప్రకటించే పరిస్థితి ఉండదని పార్టీ సీనియర్లు చెబుతున్నారు. జనసేన పొత్తుతో టిడిపి నేతలు సంబరపడుతున్నా... జిల్లాలో ఆ పార్టీ ప్రభావం ఇప్పటికీ కనిపించడం లేదు. బూత్‌స్థాయిలోనే కాదు జిల్లాస్థాయిలోనూ ఆ పార్టీకి పుష్కర కాలమైనా ఎలాంటి నాయకత్వం లేదు. ఆ పార్టీ ఆ ప్రయత్నం చేయలేదు. జిల్లా ఇప్పటికే మంచం ఎక్కిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ పునర్నిర్మాణం కదలిక మొదలైంది. సీనియర్లను సన్మానించడం, కొత్త కేడర్‌ను చేర్చుకుని కండువాలు కప్పడం, పార్టీలో చేర్చుకోవడం ప్రారంభించింది. ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తరువాత మార్పులు, చేర్పులు జరిగే అవకాశం కనిపిస్తుంది. అంతవరకు అనిశ్చతే కొనసాగుతుంది. నేతల్లో అయోమయం ఉంటుంది.

- సత్తారు భాస్కరరావు



గ్రామసభలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

నెలబొంతులో గ్రామసభ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని నెలబొంతు గ్రామాన్ని శనివారం టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ సందర్శించారు. భూసర్వేలో వచ్చిన లోపాలపై నెలబొంతులో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూసర్వేలో వచ్చిన సమస్యలు ఆయన దృష్టికి రైతులు తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామన్నారు. సర్వేలో వచ్చిన లోపాలను పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సరోజిని, సర్వే డిటి కె.నారాయణరావు, సర్వేయర్ చలపతిరావు, స్థానిక సర్పంచ్‌లు పెద్ద బొంతు ఆదిలక్ష్మి, ప్రతినిధులు అప్పారావు, జనార్ధనరావు, విఆర్‌ఒలు అన్నాజీరావు, శ్యామల్, గిరిజన రైతులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న విశ్రాంత డిఎస్‌పి

బెంతు ఒరియాలకు విశ్రాంత డిఎస్‌పి మద్దతు

ప్రజాశక్తి- కవిటి

తమ సమస్యల పరిష్కారం కోసం దీక్షలు చేస్తున్న బెంతు ఒరియాలకు విశ్రాంత డిఎస్‌పి శమ్మ ప్రసాదరావు సంఘీభావం తెలిపారు. శనివారం రిలే నిరాహారదీక్షల శిబిరానికి చేరుకున్న విశ్రాంత డిఎస్‌పి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వాలు బెంతు ఒరియాలకు అండగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా పదోరోజు దీక్షలో పాల్గొన్న మాణిక్యపురం యూత్ స్టార్ సభ్యులు మాట్లాడుతూ తమ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉపోదయ యువజన సంఘం అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్, మొగిలిపురి సీతాలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- సోంపేట

సోంపేట మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి సందర్భంగా నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలను ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, వైస్ సర్పంచ్ హేమ సుందరరావు, ఇఒ వరప్రసాద్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.3 లక్షల విరాళం

ప్రజాశక్తి- సోంపేట

సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు బాసటగా దాతలు ముందుకు వస్తూ తమవంతు విరాళాలు అందిస్తున్నారు. రోటరీ అధ్యక్షుడు దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. శనివారం సోంపేట రోటరీ క్లబ్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పైడికొట్టి దినేష్ కుమార్ సుజన్ కాంప్లెక్స్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, స్వర్గధామం, శ్రీరామ కళ్యాణ మండపం, ఉద్యానం మెడికల్ సెంటర్ నిర్మాణ పనులకు తనవంతుగా రూ.3లక్షలు రోటరీ అధ్యక్షుడుకు అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వాములైన దాతలకు రోటరీ క్లబ్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న

న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- జి.సిగడాం

పొందూరు, రాజాం మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎపి మోడల్ స్కూల్ ప్రాంగణంలో రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక సఖ్యతం, సోదర భావం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశ జీవితంలో కీలకమైందని, విద్యార్థులు మంచి, చెడులపై అవగాహన కలిగి ఉండాలని, తోటివారితో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఈ సదస్సులో రాజాం జూనియర్ సివిల్ జడ్జి పిఎస్.వి.బి.కృష్ణసాయి తేజ మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, చట్టాల ఆవశ్యకతను తెలియజేశారు. పొందూరు జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న మాట్లాడుతూ బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు స్కీమ్ 2015 అనే అంశంపై సవివరంగా తెలియజేశారు. అనంతరం న్యాయమూర్తులతో ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సదస్సులో కె.రమణమూర్తి, డి.కిరణ్ బాబు, న్యాయవాదులు ఆర్.విజయ కుమార్, ఎస్.మురళీధరరావు, వై.ఈశ్వరరావు, కె.కృష్ణారావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరు: స్థానిక మహాత్మ జ్యోతిబా మీడియం పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో భాగంగా సూపరింటెండెంట్ టి.నూకరాజు అధ్యక్షతన విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎసిఎ ఎ.ఎం.మహమ్మద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమన్నారు. వాహన చట్టాలు, ఫోక్సో చట్టంపై వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసరావు, కె.సాయిరాం, రాజు, ధర్మారావు, పల్లెటూరావు, ప్రసాద్, ప్రిన్సిపాల్ రాంబాబు పాల్గొన్నారు.

మోడల్ పేపర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- టెక్కలి

ఎపి నిరుద్యోగ పోరాటసమితి ఆధ్వర్యంలో ఎంసెట్, జెఇఇ మెయిన్స్, నీట్ పరీక్షలకు సంబంధించిన మోడల్ పేపర్లను శనివారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులే పరీక్షలలో భయాన్ని పోగొట్టేందుకు మోడల్ పేపర్లు వినియోగం అవసరమన్నారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు తలసముద్రం సూర్యం, ప్రసాద్, ఎం.మల్లేశ్వరరావు, సిహెచ్ రవి పాల్గొన్నారు.

మాతృదేవోభవ సినిమా సందడి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కాలేజీలో మాతృదేవోభవ సినిమా షూటింగ్ శనివారం సందడి చేసింది. డికె ప్రొడక్షన్ బ్యానర్ వేదాన్ని సమర్పణలో స్థానిక నటీనటులతో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ క్లాప్‌కొట్టగా ఐతమ్ కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు స్విచ్చాన్ పూజించి డైరెక్టర్ కైలాష్ గౌడ్, టీమ్‌కు అందించారు. పూజా కార్యక్రమం అనంతరం మొదటి షాట్‌ను హీరో హీరోయిన్ వర్ధమాన నటులు గణేష్ (చిన్ను), ఆఫ్రా (బెంగుళూరు) డైలాగ్ చెప్పగా సబ్ కలెక్టర్ కెమెరా స్విచ్ ఆన్ చేసారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, సాంకేతిక నిపుణులుగా నిర్మాత గజపల్లి భానుమతి, కెమెరామెన్ సెక్ కుమార్, సంగీతం హరికృష్ణ, పాటలు తుకారాం జెడ్, వంశీ పాల్గొన్నారు.

అంగన్వాడీల 24 గంటల దీక్ష

ప్రజాశక్తి- జిల్లా విలేకరుల యంత్రాంగం

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఉన్న జ్యోతిభాపూలే పార్కు ఎదుట ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన శనివారం 24 గంటలు నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ శిబిరాన్ని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలు గత 26 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొండివైఖరి వీడకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీల సంక్షేమం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కేంద్రంలోని మోడీ అమలు చేయడం చేయకపోవడం దారుణమన్నారు. ఇది కోర్టు ధిక్కరణే అవుతుందని తెలిపారు. అంగన్వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులు మానుకొని తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను సిఎం అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రాధాన్యత కలిగిన ఐసిడిఎస్ సంస్థకు నిధులు పెంచాలని, అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధాలకు, అరెస్టులకు, కేసులకు భయపడేవారు కాదని అన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళన కొనసాగుతుందని, గౌరవ వేతనం మాకొద్దు... కనీస వేతనం మాకు కావాలంటూ నినాదాలు చేశారు. ఈ దీక్షలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి, ఎం.కె.పద్మజ, జి.గిరిజ, ఎం.నీలవేణి, కె.లక్ష్మీనారాయణ, లక్ష్మి, ఎస్.రుక్మిణి, ఎస్.కమలమ్మ, జె.పార్వతి పాల్గొన్నారు.

రణస్థలం ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.సుజాత, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్ : దీక్ష చేస్తున్న అంగన్వాడీలు

పలాస-కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మంజుల, బి.సునీత, కె.జ్యోతి, బి.చామంతి, బి.నిర్మల, జయలక్ష్మి, నారాయణి, ఆర్.భవాని పాల్గొన్నారు.

కోటబొమ్మాళి ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో కార్యకర్తలు, ఆయాలు ఒంటి కాలుపై నిల్చొని నిరసన ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో అంగన్వాడీలు ఒంటి కాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పొందూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో యూనియన్ నాయకులు జ్యోతిలక్ష్మి, నాగరత్నం, రమణమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

కొత్తూరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన చేపట్టిన సమ్మెలో కె.లక్ష్మి, ఎస్.ధనలక్ష్మి, జలజాక్షి, నిర్మల, బోడమ్మ, అరుణ, ఉత్తర, నిర్మల, లక్ష్మి, ప్రమీళ, మధురవేణి, శివవర్ణ పాల్గొన్నారు.

టెక్కలిలో చేపట్టిన అంగన్వాడీల సమ్మెకు సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రైతు నాయకులు పాళిన సాంబమూర్తి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు రమణమ్మ, సుజాత, పద్మావతి, రమ, ఇందిర, అరుణ, ఉషా పాల్గొన్నారు.

ఎస్మా ప్రయోగిస్తే ప్రతిఘటన తప్పదు

ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ జిఒ నంబరు 2 జారీ చేయడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, ఎపి కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగరావు సింహచలం ఒక ప్రకటనలో ఖండించారు. సమ్మె చేసుకోవడానికి రాజ్యాంగం కార్మికులకు కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం 15 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. నాలుగేళ్లగా తమ సమస్యలు పరిష్కారం చేయాలని జీతాలు పెంచాలని అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోని స్థితిలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. నోటీసులు ఇవ్వడం, ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించడం, నిర్బంధం ప్రయోగించడం దారుణమన్నారు. అంగన్వాడీ అక్కచెల్లెమ్మలపై ప్రేమ ఉందని చెప్పే ముఖ్యమంత్రి వారిని రోడ్డున పడేయడం సిగ్గుచేటన్నారు. అంగన్వాడీలు తప్పక విజయం సాధిస్తారని, వారి పోరాటానికి గ్రామస్థాయి నుంచి మద్దతు వస్తుందని అన్నారు.

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు తీవ్ర అన్యాయం, దగా చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ప్రగల్బాలు పలికి, తన సొంత పత్రికలో కోట్లు రూపాయలు ప్రకటనలు ఇచ్చి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులను మోసం చేసారని పేర్కొన్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి గైడ్‌లైన్స్, జిఒలను జారీ చేయకపోవడంతో మిల్లర్లు, అధికారులు దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు



మాట్లాడుతున్న రవికుమార్

నానా అవస్థలు పడుతున్నారన్నారు. తెలంగాణాలో కోటి మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంటే రాష్ట్రంలో మాత్రం 85లక్షలు మెట్రిక్ టన్నులు పంట పండుతుండగా, కేవలం 32లక్షల మెట్రిక్ టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లుతో మిలాఖతై రైతులను తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో మిల్లర్లు బస్తాకు 5కేజీలు వరకూ మార్జిన్ తీసుకుంటున్నారని, దీనిపై కిందిస్థాయి ఉద్యోగులను బలిచేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, కె.శ్రీనివాసరావు, డి.రవి ఉన్నారు.

మృతుల కుటుంబాలు పరామర్శ..

మండలంలో ఇటీవల మరణించిన టిడిపి సానుబూతుపరుల కుటుంబ సభ్యులను శనివారం టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ పరామర్శించారు. మండలంలోని కనిమెట్ట, కింతలి, దల్లవలస, సీపాన గడ్డెంనాయుడుపేట, రాపాక, ఇల్లయ్యగారిపేట గ్రామాలలో మృతులు కుటుంబాలను పరామర్శించారు. ఈయనవెంట జిల్లా టిడిపి తెలుగు యువత కార్యదర్శి బలగ శంకరభాస్కరరావు, టిడిపి నాయకులు కండాపు శ్రీనివాసరావు, కె.బుజ్జీ, మనోహర్, కె.గొల్లయ్య, పి.ఆనంద్, చింత మహేష్ పాల్గొన్నారు.

'మార్పు' కోరుకున్నదొక్కటే...

ప్రజాశక్తి- కవిటి

మార్పు బాలకృష్ణమ్మ కోరుకున్నది ఉపాధ్యాయుల ఐక్యతేనని ఎపిటిఎఫ్ కౌన్సిలర్ సుమలత అన్నారు. మార్పు బాలకృష్ణమ్మ 11వ వర్ధంతి కార్యక్రమం శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారానికి పోరుబాటలో పయనిస్తూ బాధ్యతలు నిర్వర్తించాలని బాలకృష్ణమ్మ ఆకాంక్షించినట్టు తెలిపారు. అనంతరం జోహార్ బాలకృష్ణమ్మ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొగిలిపురి ఢిల్లీశ్వరరావు, ఎం.గోపి, బి.ధర్మారావు, ఎస్.రాజబాబు, కె.రంగారావు, శ్రీరాంమూర్తి బిసాయి, రాంబాబు, రవి, చలపతి పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందజేస్తున్న ప్రిన్సిపాల్

డిగ్రీ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం సిబిజెడ్ విద్యార్థులకు 30 రోజుల ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికెట్ కోర్స్ ట్రైనింగ్ ముగిసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.రోబిన్ కుమార్ పాడి ఆధ్వర్యంలో బాటనీ లెక్చరర్ తెలుకుల బృందావనం ఆర్గానిక్ ఫర్మింగ్ కి సంబంధించిన సర్టిఫికెట్‌లు విద్యారులకు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ పి.రామకృష్ణ, వృక్షశాస్త్ర అధ్యాపకులు పి.స్నేహలత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిత్యానంద పట్నాయక్ చేతులమీదగా సర్టిఫికేట్‌లు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుశాంత్ జన్న, కో-ఆర్డినేటర్ ఎన్.శివకుమార్, నాక్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, దుర్యోధన దళై, సంతోష్ కుమార్, నాగేశ్వరరావు, త్రిపాటి, లోకేష్, ఈశ్వరరావు, దేవరాజు, రాధా, శ్రీహరి పాల్గొన్నారు.

సంక్షేమం పేరుతో సంక్షోభం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

సంక్షేమం పేరుతో సిఎం జగన్ రాష్ట్రంలో తీవ్ర సంక్షోభం సృష్టిస్తున్నారని టిడిపి రాష్ట్ర బిసి సాధికారిక కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ సంక్షేమం పేరుతో భవిష్యత్‌ను అంధకారం చేస్తున్నారన్నారు. టిడిపి పాలనలో 34 శాతం ఉన్న బిసి రిజర్వేషన్లను 10 శాతానికి కుదించి రాజ్యాంగ బద్ధంగా వచ్చిన 16,800 రాజకీయ పదవులను బిసి సామాజిక వర్గానికి దక్కకుండా చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి హబ్‌గా మార్చేశారని, గంజాయి కేసుల్లో ఇరుకుంటున్న వారు బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలేనని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రాష్ట్ర దుస్థితి ఎలా ఉంటుందో ప్రజాలంతా ఆలోచించు కోవాలన్నారు.

'తెప్పల'కు ఘన సత్కారం

ప్రజాశక్తి- పలాస

రాజమహేంద్రవరం గైట్ కళాశాలలో ఆంధ్ర సరస్వతి పరిషత్, చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పలాసకు చెందిన ప్రముఖ రచయిత, నటుడు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి ఘన సత్కారం లభించింది. నా జన్మభూమి అనే అంశంపై కవితాగానం చేసి ప్రశంసలు పొందారు. సంచాలకులు డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి ప్రముఖ కథా రచయిత్రి గుడిపూడి రాధికారాణి చేతులమీదుగా పతకం, ప్రశంసాపత్రం అందుకున్నారు.



అధికారులను నిలదీస్తున్న సాయికృష్ణ

మిల్లర్లా... దళారులా.?

ప్రజాశక్తి- పలాస

రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారని, తేమశాతం పేరుతో అదనంగా రెండు నుంచి ఐదు కేజీల వరకు అదనంగా ధాన్యాన్ని తీసుకుంటున్నారని, వీరు మిల్లర్లా, దళారులా అంటూ ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైస్ ఎంపిపి తలగాన శ్రీరాములు, దువ్వాడ రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపిఉంగ ప్రవీణ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ, పెదంచల సర్పంచ్ వరిశ రామారావు మాట్లాడుతూ పంటలు పండక, సాగునీరు అందక పంటలు నాశనమైందని, మరోవైపు మిల్లర్లు రైతుల నుంచి ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నరని, ధాన్యాన్ని మిల్లుకు తీసుకు వెళ్తుంటే రోజుల తరబడి బస్తాలను అన్‌లోడ్ చేయకపోవడంతో అదనంగా ట్రాక్టర్లుకు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని దీనిపై రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై వ్యవసాయ శాఖ ఎఒ పోలారావు, సివిల్ సప్లై డిటి రవికుమార్ మాట్లాడుతూ అదనంగా ధాన్యాన్ని మిల్లర్లు తీసుకుంటే మా దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి మండల సమావేశానికి హౌసింగ్ ఎఇ హాజరు కావడం లేదని, అయినా హౌసింగ్ ఎఇపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బొడ్డపాడు సర్పంచ్ తామడ మధన్ అధికారులను ప్రశ్నించారు. హౌసింగ్ ఎఇ వచ్చేవరకు సమీక్ష చేయవద్దని సభ్యులు స్పష్టం చేశారు. తర్లకోట సర్పంచ్ కొర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీలో ముగ్గురు ఆశావర్కర్లు ఉన్నా ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారని, మరో ఆశావర్కర్ పని చేయడం లేదని చెబుతున్నా ఆమెపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రెంటికోట వైద్యాధికారి సునీల్ కుమార్‌ను నిలదీశారు. రూ.3.32 కోట్లుతో బడ్జెట్ ఆమోదించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్ మధుసూదనరావు, ఎంపిడిఒ ఎన్ రమేష్ నాయుడు, జెడ్‌పిటిసి మచ్చ రత్నాలమ్మ, మండలస్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 18వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా నగరంలోని జ్యోతిరావు పూలే పార్కు వద్ద నిరసన శిబిరాన్ని కొనసాగిస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జెఎసి అధ్యక్షులు పైడి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై అనుసరిస్తున్న వైఖరిని తప్పుపట్టారు. తక్షణమే నాయయసమ్మతమైన సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలన్నారు. ఓ వైపు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్ధాకలితో ఉద్యమిస్తున్న ఉద్యోగులపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. కార్యక్రమంలో కెజిబివి ఉద్యోగుల సంఘం నాయకులతో పాటు జెఎసి నాయకులు డి.శ్రీనివాసరావు, గిరిధర్ పోతయ్య, తారక్, రాము, యుగంధర్, రామకృష్ణ, గౌరీశంకర్, పైడి అనితాకుమారి, అరుంధతి, విమల, జయలక్ష్మి పాల్గొన్నారు.

అరాచక పాలనకు స్వస్తి పలకాలి



మాట్లాడుతున్న లక్ష్మీదేవి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపుఇచ్చారు. ఈ మేరకు శనివారం ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని, ప్రభుత్వ భూములు అన్నవి కబ్జాకు గురి అవుతున్నాయని అన్నారు. లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, దీనిని సరిచేయాలంటే చంద్రబాబే సిఎం కావాలని చెప్పారు. రానున్న కాలంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ మ్యానిఫెస్టో రూపొందించామని, సూపర్ సిక్స్ పేరిట రూపుదిద్దుకున్న ఈ ఎన్నికల ప్రణాళికలో ఆడబిడ్డ నిధి కింద పద్దెనిమిదేళ్లపై బడిన మహిళలకు 1500 చొప్పున రూ.పది వేలు చెల్లిస్తామని అన్నారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎందరు చదువుకున్న పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున చెల్లిస్తామని తెలిపారు. ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని ఆడబిడ్డలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి సింతూ సుధాకర్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, రూరల్ మండలం తెలుగుదేశం అధ్యక్షుడు సీర రమణయ్య, గార మండలం టిడిపి అధ్యక్షుడు లోపింటి రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో బెంతు ఒరియాలు లేరు



మాట్లాడుతున్న జగ్గారావు

నందిగాం: జిల్లాలో బెంతుఒరియాగా చెప్పుకుంటున్న వారు ఒడ్డి, ఒరియా, బిసి కులానికి చెందిన వారని గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు మొగిలిపాటి జగ్గారావు అన్నారు ఈ మేరకు శనివారం మాట్లాడుతూ గిరిజన సంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ టిసిఆర్, టిఐ అధ్యయనం ప్రకారం 1961 జనాభా లెక్కలు సీతంపేట పిఒ ఇచ్చే నివేదికలో కోటియా, బెంతు ఒరియాలు 1979లో శ్రీకాకుళం జిల్లా నుంచి విజయనగరం జిల్లా ఏర్పడిన తర్వాత బెంతుఒరియాలు ఉన్న గ్రామాలు ఇప్పుడు విజయనగరంలో ఉన్నాయని తేల్చారన్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో ఉన్నవారు నిజమైన బెంతు ఒరియాలు కారని వక్రమార్గంలో బెంతు ఒరియా సర్టిఫికెట్ పొందాలని చూస్తున్నాం న్నారు. అధికార పార్టీ ఓట్లు కోసం నిజమైన గిరిజనుల రిజర్వేషన్ అగ్రకులాలకు అందించాలని చూస్తున్నారన్నారు. అగ్రకులాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రయత్నం ఆపకపోతే తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మొగిలిపాటి గణపతి, శొంఠినూరు భుజంగరావు, రుగాడ లక్ష్మి, మొగిలిపాటి అరుణ, బొడ్డపాటి కృష్ణరాజ్ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి- నందిగాం

మండలం కొత్త అగ్రహారం పంచాయతీ పరిధిలో జడ్డాడ గ్రామానికి చెందిన తర్ని లలిత(23) శుక్రవారం మధ్యాహ్నం తన స్వగృహంలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన బంధువులు టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడనుంచి శ్రీకాకుళం రిమ్స్‌కు వైద్యులు రిఫర్ చేశారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. ఈమె గత కొంతకాలంగా ఫిట్స్‌వ్యాధితో బాధపడుతూ బాధ భరించలేక శుక్రవారం ఆత్మ హత్యకు పాల్పడినట్లు నందిగాం ఎస్ఐ మహమద్ అమీర్ ఆలీ తెలిపారు. మృతురాలు తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కాలి బూడిదైన వరిచేను కుప్పలు

మూడు వరి కుప్పలు దగ్ధం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో పెంగువాడలో శనివారం మూడు వరిచేను కుప్పలు దగ్ధమయ్యాయి. లంబ సూరయ్యకు సంబంధించి మూడున్నర ఎకరాలు వరిచేను కుప్పలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కుప్పలకు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. దాదాపు రూ.90వేలు వరకు నష్టం ఉంటుంది. స్థానికులు మంటలను అదుపు చేశారు. చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి కావడంతో బాధితుడు కన్నీరు మున్నీరయ్యాడు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న వెంకటరమణ

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అరసవల్లి స్టేట్ బ్యాంక్ శాఖలో యూనియన్ కేలండర్‌ను రీజియన్ సెక్రటరీ వెంకటరమణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి సర్కిల్ ఏర్పడిన తర్వాత యూనియన్ సాధించిన విజయాలను తెలియజేసారు. అందులో భాగంగా యూనియన్ ఉద్యోగుల వేతన సవరణను సాధించిదని కొనియాడారు. విశాఖపట్నం మాడ్యూల్ కామ్రేడ్స్ సుష్మ గైడెన్స్‌లో స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు సమర్థవంతగా పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో లోకల్ సెక్రటరీలు క్రాంతి, రమేష్, నాయుడు, ప్రదీప్, శ్రీనివాస్, సంతోష్, రాజు, వసంత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ పిలకా రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం పురుషోత్తపురం 1, 2 వార్డుల్లో స్వయంశక్తి సంఘాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో 2వ వార్డు ఇన్‌ఛార్జి చాట్ల తిరుపతి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న గౌతు శిరీష

టిడిపి గెలుపునకు కృషి చేయాలి

పలాస: రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మందస మండలం బహడపల్లి పంచాయతీ నల్లబొడ్లురు గ్రామంలో టిడిపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి నాయకులు కొండలను మింగేస్తున్నారని, ఈ విషయం మండల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమని, ఎవరికి భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో బొడ్డు జగన్నాథం, బొడ్డు వాసు, బొడ్డు కూర్మారావు, బొడ్డు శ్యామ్ సందేశ్, బొడ్డు హరికృష్ణ, కాములమ్మ, సాలిన వెంకయ్య పాల్గొన్నారు.

పలాస: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలను సృష్టించి ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, వైసిపి పాలనకు స్వస్తి చెప్పాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అరాచకాలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు రా...కదిలి రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరలా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు ప్రాణహాని తప్పదన్నారు. రా కదలి రా ద్వారా ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు తేడా లేకుండా వైసిపి నాయకులు కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

సంతబొమ్మాళి: మండలంలో 33 కెవి ఫీడర్ మెంటినెన్స్ కారణంగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు టెక్కలి విద్యుత్‌శాఖ డిఇ ఎస్.శ్రీనివాసరావు, ఇఇ శంకరరావు, సంతబొమ్మాళి ఎఇశివకుమార్ తెలిపారు. ప్రజలు గమనించాలన్నారు.

తేజేశ్వరరావు పరామర్శ

కొత్తూరు : మండలంలో కడుమ గ్రామానికి చెందిన బురాడ లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. వీరి కుటుంబానికి పాతపట్నం సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు శనివారం పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ వలురౌతు ధర్మారావు, బురాడ బాబూరావు, ప్రసాదరావు, రాములు, చిన్నోడు, వరహాలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎపిఎం కూర్మారావు

నారీశక్తికి నూతన ఉత్తేజం

ప్రజాశక్తి- ఆమదాలవలస

గ్రామీణ, పట్టణ మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అవగాహన చేసుకొని స్వయంశక్తి సంఘం సభ్యులు నూతన ఉత్తేజంతో సంఘం, కుటుంబ అభివృద్ధి కోసం పనిచేయాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. శనివారం మండల పరిధిలో నెల్లిపర్తి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి అధ్యక్షతన ఎంపిడిఒ వాసుదేవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ పథకం ద్వారా మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలనే లక్ష్యంతో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేయడం ద్వారా, దశాబ్దాల నుంచి మహిళలు ఎదురుచూస్తున్న సాధికారతకు జీవం పోసిందన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టుకోవడానికి బ్యాంకు విల్లింగ్ ఉన్నవారికి 35 శాతం సబ్సిడీతో మిషనరీస్ కొనుగోలుకు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి దుంపల గోవిందరావు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు సుభద్ర, రమణ, చంద్రరావు పాల్గొన్నారు.



ఆమదాలవలస : పోస్టర్లను అందజేస్తున్న టిడిపి నాయకులు

బాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ

ప్రజాశక్తి- ఆమదాలవలస

చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర బీసిసెల్ కార్యదర్శి బోర గోవిందరావు అన్నారు. శనివారం పట్టణంలో మెట్టక్కివలసలో కుప్పిలివారి వీధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైసిపి అరాచక పాలనను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు లంక నాగరాజు, యాదవ సంఘం నాయకుడు నాగళ్ల మురళీధర్, వైకుంఠం, మొయ్యి రమణ, చిరంజీవి, గోపి పాల్గొన్నారు.

పొందూరు: మండలం రాపాక పంచాయతీ వావిలపల్లిపేటలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, నాయకులు పైడి బాబూ రావు, పైడి రాంబాబు, పైడి వాసు, వాములపల్లి అప్పారావు పాల్గొన్నారు.

దాణా పంపిణీ

ఇచ్ఛాపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం పెరటికోళ్లకు దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులు ఆదాయ అభివృద్ధి పెంపుకోసం పెరటి కోళ్ల 30 యూనిట్లు, యూనిట్‌కి 11 చొప్పున 330, దాన, మెడిసిన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పంపిణీలో ఎంపిపి, జెడ్‌పిటిసి ప్రతినిధులు, కె.మోహనరావు, ఉప్పాడ రాజా రెడ్డి, వెలుగు ఎపిఎం ప్రసాదరావు, వైస్ ఎంపిపి దున్న గురుమూర్తి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

కోటబొమ్మాళి : మండలంలో చౌదరికొత్తూరు, కురడు, కోటబొమ్మాళి, విశ్వనాధపురం, జగన్నాధపురం, నారాయణపురం, బమ్మిడిపేట, పెద్దబమ్మిడి, మహదేవపురం,, మాసాహెబ్‌పేట, కూర్మనాధపురం, గంగుపేట, నారాయణవలస తదితర గ్రామాల్లో శనివారం 1273 పశువులకు గాలికుంటువ్యాధి నివారణ ఉచిత టికాలను పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందజేస్తున్న గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు తప్పనసరిగా వేయించుకోవాలని సూచించారు. చల్లని వాతావరణంలో ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈ టీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేశాక ఆరుబయట మేపుకు తీసుకు వెళ్ళకూడదని పాడి రైతులకు వివరించారు. తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రజ్ఞచైతన్య, ముకుందరావు, బలరాం, బాలయ్య పాల్గొన్నారు.



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

జగన్ మాట నిలబెట్టుకున్నారు



శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతు మంత్రి ప్రసాదరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని సచివాలయం పరిధిలో నూతన పింఛను కానుకలను కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తెలుగు రమేష్, ధర్మాన రఘునాధమూర్తి, రబ్బ శ్రీనివాసరావు, అడ్మిన్ సెక్రటరీ సిహెచ్.సుశీల, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ ధర్మాన వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కవిటి : సామాజిక పింఛన్ల పెంపు విషయంలో సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలం మాణిక్యపురం గ్రామంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా వరక పంచాయతీలో వైసిపి నాయకుడు శ్రీకాంత్ పురియా ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేశారు. పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజు సాహు, ఎంపిటిసి ప్రతినిధి సంతోష్, పిఎం తిలక్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచిన పింఛన్లుతో లబ్ధిదారుల్లో కొత్త వెలుగు వచ్చిందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ యు.భారతి దివ్య అన్నారు. ఈ నెల 1 నుంచి 8 వరకు పెంపు పింఛన్ వారోత్సవాల్లో భాగంగా 16వ వార్డులో లబ్ధిదారులకు పింఛను అందించారు. కార్యక్రమంలో అడ్మిన్ ప్రియాంక, సంక్షేమ కార్యదర్శి హుస్సేన్, వాలంటీర్లు, గృహసారథులు డబ్బిరు పద్మ, లక్ష్మణ్, సౌజన్య పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: స్థానికి ఎంపిడిఒ కార్యాలయంలో టెక్కలి వైసిపి ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి చేతులమీదుగా పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఎంపిడిఒ జి.ఉమా సుందరి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎఎంసి చైర్మన్ సుగ్గు పుణ్యవతి, వైసిపి మండల అధ్యక్షులు జీరు బాబురావు, మండల మహిళా అధ్యక్షురాలు జోగి రాములమ్మ, వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ చేతులుమీదుగా పంపిణీ చేశారు. ఎంపిపి కిల్లి ఉషారాణి, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, వైసిపి మండల



సంతబొమ్మాళి : మాట్లాడుతున్న వాణి

అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: స్థానిక పంచాయతీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి పింఛను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అట్లా సరోజనమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు సత్తారు సత్యం, సర్పంచ్ గొండెలి సుజాత, ఎంపిటిసిలు కూన పార్వతి, పీత హేమలత, మండలపార్టీ అధ్యక్షులు బగాది హరి, సచివాలయ కన్వీనర్లు శిగిలిపల్లి మోహనరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలో మంచాలపేటలో నూతనంగా మంజూరు అయిన పించన్లను సర్పంచ్ కాళ్ల సంజీవరావు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపాన బాలకృష్ణ, వార్డు మెంబర్ పంచిరెడ్డి కృష్ణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ లావేటి చంద్రకళ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ వారోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నౌపడ

సంతబొమ్మాలి మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సంతబొమ్మాలి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మహిళా అధ్యక్షురాలు సిహెచ్ మాలతి అధ్యక్షతన ప్రముఖ సంఘ సేవకురాలు క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళ్లర్పిస్తూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. ఎంఇఒ చిన్నవాడు, అర్జునుడు, యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాపారావు, గణపతిరావు, గౌరవ సలహాదారు ఎల్‌వి రమణ, గౌరవాధ్యక్షులు ఆనందరావు, కోశాధికారి వై.సింహాచలం, ఉపాధ్యక్షులు పాల్గునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెక్కలి: స్థానిక పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి



నౌపడ : మహిళా ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నివాళ్లర్పించారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.శోభారాణి యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, సహాధ్యక్షులు కురమాన దాలయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.గణపతిరావు, తమ్మినేని వైకుంఠరావు, పాలవలస ధర్మారావు, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: సావిత్రిబాయి పూలే జయంతోత్సవ వేడుకలు జెఆర్‌పురం ఎంపిపి స్కూల్ వద్ద యూటిఎఫ్ మండల అధ్యక్షులు రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ త్రినాధరావు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రవికుమార్, నారాయణరావు పాల్గొన్నారు.



జీవామృతం తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాధికారులు

సేంద్రీయ వ్యవసాయం ముద్దు

ప్రజాశక్తి- కవిటి

సేంద్రియ పద్ధతిలో చేసే వ్యసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జి తులసయ్య అన్నారు. మండలం బెలగాం గ్రామంలో జీవామృతంతో కూరగాయల సాగుపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తులసయ్య మాట్లాడుతూ 200 లీటర్ల డ్రమ్ములో 180 లీటర్ల నీరు, రెండు కేజీల బెల్లం, రెండు కేజీల పప్పుల పిండి, 10లీటర్ల ఆవు మూత్రం, 10 కేజీల ఆవుపేడ, గుప్పెడు పుట్టమన్ను డ్రమ్ములో వేసి మురగబెట్టి ఆరు రోజుల తర్వాత జీవామృతం తయారవుతుందని తెలిపారు. తయారైన జీవామృతం పంటలకు వాడితే దిగుబడే కాకుండా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయన్నారు. స్థానిక రైతు బాసుదేవ్ రౌలో కూరగాయల తోటలో ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. కార్యక్రమంలో చిట్టిబాబు, ఐసిఆర్‌పి స్వాతి, సంతోషి, శ్రీదేవి, రైతులు పద్మావతి, శారద పాల్గొన్నారు.

మహిళలు మెచ్చేది ముగ్గులే

ప్రజాశక్తి- పలాస

మహిళలు మెచ్చేది ముగ్గులేనని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస మదర్ థెరీసా పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గుల పోటీలు చూస్తుంటే సంక్రాంతి ఇప్పటి నుంచే వచ్చినట్లు ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో 50 మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా ప్రథమ స్థానాన్ని టి.జ్యోతి (పలాస), ద్వితీయ స్థానాన్ని జి.సునీత (కాశీబుగ్గ), తృతీయ స్థానాన్ని వజ్రపుకొత్తూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన కె.భవ్యశ్రీ నిలిచారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ శిరీష ప్రత్యేక షీల్డు అందించగా, ప్రథమ విజేతకు రూ.6వేలు, ద్వితీయ



ముగ్గులను పరిశీలిస్తున్న శిరీష, బాబూరావు

విజేతకు రూ.4 వేలు, తృతీయ విజేతకు రూ.3వేలు నగదు అందించడంతో పాటు ఐదు మంది మహిళలకు ప్రోత్సాహకం కింద చీరలు అందించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, మదర్‌థెరిసా విద్యాలయం డైరక్టర్, ప్రిన్సిపాల్ వజ్జ భవాని, ఇన్‌ఛార్జి ప్రసాదరావు, ఉపాధ్యాయులు జోగారావు, కూర్మారావు, చిరంజీవి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- టెక్కలి

మండలంలో తలగాం ఎట్ నౌపడా ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది విద్యార్థులకు బిగ్‌హెల్ప్ అసోసియేషన్ సౌజన్యంతో హెచ్‌ఎం ధర్మారావు చేతుల మీదుగా శనివారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పేద విద్యార్థులు చదువులో ముందంజలో ఉండేందుకు అసోసియేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చైర్మన్ సివి.రాజా తెలిపారు. కార్యక్రమంలో బిగ్‌హెల్ప్ అసోసియేషన్ జోనల్ డైరెక్టర్ ఎల్.జె.కృష్ణారెడ్డి, డైరెక్టర్ రమేష్ కుమార్, కృష్ణారావు, ఉపాధ్యాయులు బోడ్డేపల్లి విద్యావతి, బి.లత, బి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాసరావు, ఆర్.వీరాస్వామి పాల్గొన్నారు.



వంటకాలను పరిశీలిస్తున్న ఎంఇఒ శివరాంప్రసాద్

'మహర్షి' లో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి- సోంపేట

పండగ సంబరాల్లో భాగంగా సోంపేట పట్టణంలో మహర్షి విద్యానికేతన్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ వంటకాలతో ఆకట్టుకున్నారు. కంచిలి ఎంఇఒ సప్పటి శివరాం ప్రసాద్ వివిధ రకాల వంటకాలను పరిశీలిస్తూ పండగ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేయడం గొప్ప విషయమన్నారు. ఫుడ్ ఫెస్టివల్లో పాల్గొన్న బాలబాలికలకు బహువతులను అందజేశారు. కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు ఎపి మురళీమోహన్, జివిఎస్ఎస్ ప్రసాద్, విఎల్ శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

నరసన్నపేట : స్థానిక పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుమారు 150 మంది కార్మికులకు నిత్యావసర వస్తువులు (బట్టలు, చెప్పులు, సబ్బులు, కొబ్బరినూనె, వంటనూనె, కందిపప్పు, గోధుమపిండి, బెల్లం) సర్పంచ్ బి.శంకర్ శనివారం పంపిణీ చేశారు. ఈ విధంగా గతంలో ఎవరూ పంపిణీ చేయలేదని, ఈ ఏడాది ఇలా పంపిణీ చేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, మాజీ ఉప సర్పంచ్ పొట్నురు కృష్ణప్రసాద్, మెంబెర్లు కోరాడ చంద్రభూషణ గుప్త, రఘుపాత్రుని శ్రీధర్, బంకుపల్లి లోకనాధ శర్మ, పంచాయతీ కార్యదర్శి సవర చిన్నారావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



బహుమతులందజేస్తున్న పగడాలమ్మ

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- టెక్కలి

ఈ నెల 19న విజయవాడలో స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో చేపట్టిన వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు టెక్కలి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిణి గార పగడాలమ్మ చేతులమీదుగా శనివారం బహుమతులు అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డివిజన్‌స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు 70 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జట్టుని ఎంపిక చేశారు. ఉపవిద్యాశాఖాధికారిణి గార పగడాలమ్మ మాట్లాడుతూ టెక్కలి డివిజన్‌స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావు, పాఠశాల హెచ్‌ఎం నాగభూషణం, ఉపాధ్యాయులు తాళభద్ర ధర్మారావు, మక్కా ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.



జయప్రకాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దుర్గారావు

పాఠశాలను మళ్లీ తెరిపించాలని వినతి

ప్రజాశక్తి- పలాస

గిరిజన ప్రాంతాల్లో మూత పడిన ప్రభుత్వ పాఠశాలలను మళ్ళీ తెరిపించాలని జనసేన నాయకులు డాక్టర్ వి.దుర్గారావు కోరారు. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ డా.జయప్రకాశ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన బాలలకు వసతి సౌకర్యం కల్పించి పాఠశాల విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. గిరిజన గ్రామాల్లో పాఠశాల లేకపోవడంతో చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గిరిజన గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడం, వర్షాకాలంలో మార్గమధ్యంలో వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపడంలేదన్నారు. గిరిజన పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయనతో పాటు జనసేన నాయకులు కూన కృష్ణారావు, దిలీప్ కుమార్ పాణిగ్రాహి, దినేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు తెరవాలి

ప్రజాశక్తి- పలాస

అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా తెరిచి పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ సచివాలయం ఉద్యోగులకు ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం అంగన్వాడీ కార్యకర్తల స్థానంలో నియమించిన సచివాలయ ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలపై ఆగ్రహంగా ఉందని, ఎస్మా ప్రయోగం చేసిందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు నుంచి సరఫరా అవుతున్న పౌష్టికాహారం సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. సమయపాలన పాటించాలన్నారు. పౌష్టికాహారం పంపిణీ ఎలా చేయాలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అవగాహన కల్పించారు. సమావేశంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు దానమ్మ, సునీత పాల్గొన్నారు.

సచివాలయ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని అమలకుడియా సచివాలయ భవననిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిపి ఉంగ ప్రవీణ అధికారులను ఆదేశించారు. మండలంలో అమలకుడియా సచివాలయ భవన నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో వారంరోజుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆమెతో పాటు ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, సర్పంచ్ కొర్ల శిరీష, కొర్ల మురళీకృష్ణ చౌదరి, గరుడఖండి సర్పంచ్ బొత్స రాజేశ్వరి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.